క్లుప్తంగా

ఇసుక రీచ్‌కు హద్దులు ఏర్పాటు చేయాలని వినతి

కనగల్: మండలంలోని ఎస్ లింగోటం గ్రామ వాగులోని ఇసుక రీచ్‌కు హద్దులను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు తహసీల్దార్ బి.పద్మకు వినతిపత్రం అందజేశారు. వాగు స్థలాన్ని కబ్జా చేసిన వారికి త్వరలోనే నోటీసులు ఇచ్చి హద్దులను ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.

ఇంటింటికీ సీపీఎం

నాంపల్లి: ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. పసునూర్ గ్రామంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము ముఖేష్, అందుగుల రాములు పాల్గొన్నారు.

ఎంజీయూ విద్యార్థులను అభినందించిన వీసీ

నల్లగొండ టూటౌన్: ఎంజీ యూనివర్సిటీ తెలుగు శాఖలో చదివి యూజీసీ నెట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం ఎంజీ యూనివర్సిటీలో వైస్ చాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షురాలు అరుణ ప్రియ, తెలుగు శాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షుడు డాక్టర్ బెల్లి యాదయ్య, అధ్యాపకులు ఎం.ఆనంద్, సత్యనారాయణరెడ్డి, అనితకుమారి, నర్సింహ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం

నకిరేకల్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని లయన్స్ సెంటినియల్ క్లబ్, లయన్స్ క్లబ్ పూర్వ జోన్ చైర్మన్ రావిరాల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం చేనేత కార్మికులను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి కందాల వెంకట్‌రెడ్డి, ఉడిపి శేఖర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలి

మర్రిగూడ : ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.6వేలు, ఇతరులకు రూ.4వేలు పింఛన్ పెంచాలని వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు మేతరి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వట్టిపల్లి పరిధి భట్లపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని, పింఛన్లు పెంచాలని, రుణాలు అందించాలని, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. అనంతరం ఆయా గ్రామశాఖ అధ్యక్షులుగా మాదగోని నరసింహ, వడ్లె వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బొంత దశరథ, పొన్నం ఆంజనేయులు, మునుకుంట్ల రమేష్, జిల్లా తిరుమలేష్, మైలారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

భజరంగ్‌కు సన్మానం


భజరంగ్‌ను సన్మానిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు

రామగిరి(నల్లగొండ): ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన సందర్భంగా సాక్షి ఫొటో జర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్‌ను టీఎన్‌జీఓ జిల్లా నాయకులు స్థానిక టీఎన్‌జీఓ భవనంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ల మురళి, శేఖర్‌రెడ్డి, నర్సింహాచారి, విజయ్, జయరావు, ప్రదీప్, రణదీవే, భాస్కర్, ఆంజనేయులు, సత్యనారాయణ, నారాయణస్వామి, బుర్రి సునిత, రమ్యసుధ, పుట్ట సునిత, వెంకటరమణ, అనురాధ, సుమలత, సుజాత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు

చండూరు : చండూరు ఆర్‌డీఓ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఆర్‌డీఓ శ్రీదేవి శుక్రవారం తెలిపారు. జాతీయ వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు అధికారులను మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. వర్షం వల్ల ఏదైనా సమస్య తలెత్తితే 83740222494 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం మహిళలు వరలక్ష్మీ వ్రత పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వాయినాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నార్కట్‌పల్లి: సామూహిక వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ..


చిట్యాల : సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని రామకోటి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


నకిరేకల్ : వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు


మునుగోడు : కనకదుర్గ ఆలయంలో పూజలో పాల్గొన్న మహిళలు


నకిరేకల్ : శ్రీ కాళికామాత ఆలయంలో పూజలో పాల్గొన్న మహిళలు

యూజీడీ పనులు త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్: పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని మూడో వార్డు శేషమ్మ గూడెంలో నిర్మించిన మురుగునీరు శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. . 2008లో నల్లగొండలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు రూ.56 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి పూర్తి చేయలేదన్నారు. 2014లో రూ. 32 కోట్ల అంచనా వ్యయాన్ని పెంచి ఆరు సంవత్సరాలు పూర్తయినా నేటివరకు శుద్ధి కేంద్రాన్ని వినియోగంలోకి తేలేదని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, అవుట రవీందర్, కుంభం కృష్ణారెడ్డి, గాదే నరసింహ, పాత లింగయ్య, అద్దంకి నరసింహ, మధుసూదన్ రెడ్డి, సైదాచారి, సత్యనారాయణ, ఎండీ సర్దార్ అలీ పాల్గొన్నారు.


మురుగుశుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాయకులు

రిజర్వేషన్ల అమలును పట్టించుకోని కేంద్రం

నల్లగొండ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిల్లును కేంద్రానికి పంపితే.. కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి అన్నారు. శుక్రవారం ఆయన నల్లగొండలోని మగ్దూమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తమిళనాడులో వలె తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ సహాయ కార్యదర్శి లెనిన్, ఎండీ.యూసుఫ్, పాండరయ్య, వీరయ్య, సుజాత, విజయ, కౌసల్య, చింత ధనలక్ష్మి పాల్గొన్నారు.

‘ప్రజలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి’

మునుగోడు: గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని, మంచినీరు కూడా అంతంత మాత్రంగా సరఫరా అవుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం ఆరోపించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా గ్రామ పరిపాలన అధికారం ప్రత్యేక అధికారులకు అప్పగించడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదన్నారు. కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారన్నారు. సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు, వడ్లమూడి అనుమయ్య, మేడి రాములు, కట్ట లింగస్వామి, వంటెపాక అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించండి

కట్టంగూర్ : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీఓ పి.జ్ఞానప్రకాశ్‌రావు అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో ఎక్సైజ్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి ఈత మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. మానవాళి మనుగడకు ప్రాణ వాయువునిచ్చే మొక్కలను విరివిరిగా పెంచాలన్నారు. అనంతరం గౌడ కులస్తులకు 2 వేల ఈత మొక్కలను పంపిణీ చేశారు. ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఏపీఓ కడెం రాంమోహన్, ఈసీ ఎస్.వెంకన్న, ఎఫ్ఏ దాసరి యాదగిరి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి


చెక్కుల మంజూరు పత్రాలతో దివ్యాంగులు

కట్టంగూర్ : ప్రతిఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డా.రెడ్డీస్ ఫౌండేషన్ హైదరాబాద్ సహకారంతో నార్కట్‌పల్లి మండలానికి చెందిన 10 మంది దివ్యాంగులకు, కట్టంగూర్ మండలానికి చెందిన 10 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.25 వేల విలువ చేసే చెక్కు మంజూరు పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు. అడిషన్ డీఆర్‌డీఓ శ్రావణ్‌కుమార్, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, డీపీఎం మోహన్‌రెడ్డి, సీడీపీఓ అస్రా, రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పీఎస్ శ్రీనివాస్, ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఏపీఎం రాములు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పద్మావతి, శారదారాణి, క్లస్టర్ కోఆర్డినేటర్స్ మణికంఠ, వినయ్‌కుమార్, మహేష్, ఓంప్రకాశ్ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు ప్రభాకర్

తిప్పర్తి : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుతూ ఉపాధ్యాయుడు ప్రభాకర్ శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో వారాంతపు సంతలో అవగాహన కల్పించారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ సెలవు రోజుల్లో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో తిప్పర్తి ఎస్ఐ శంకర్, ఎఎస్ఐ రాంమూర్తి పాల్గొన్నారు.

మహాలక్ష్మి దేవిగా శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని వరలక్ష్మీదేవిగా అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి నిత్యపూజలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయంలో జరిగిన కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఒడిబియ్యం చీరె సారెను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈఓ అంబటి నాగిరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

రాఖీ పండుగ సందడి



రామగిరి(నల్లగొండ) : జిల్లా కేంద్రంలో రాఖీ పండుగ సందడి నెలకొంది. శనివారం పండుగ కావడంతో రాఖీ దుకాణాలు మహిళలు, యువతులతో కిక్కిరిసిపోయాయి. స్వీట్ దుకాణాల వద్ద రద్దీ వాతావరణం ఏర్పడింది.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి: విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలంలోని రాయపురంలో గల సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించడం ద్వారా తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, కౌన్సిలర్ కందాల భిక్షంరెడ్డి, మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్, టి.సాగర్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నల్లగొండ టౌన్: వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ ఆధ్వర్యంలో పేద మెడికల్ విద్యార్థిని ఆర్.చందనదుర్గకు భావన- శ్రీనివాసరావు సహకారంతో రూ.2,15,000 స్కాలర్‌షిప్‌ను శుక్రవారం క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ అందజేశారు. ముందుగా నల్లగొండలో క్లబ్ వెల్‌కమ్ బోర్డు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎల్వీ కుమార్, బండారు వెంకటేశ్వర్లు, కోటగిరి రామకృష్ణ, మిట్టపల్లి రామన్న, వీరెల్లి సతీష్ కుమార్, తాళ్లపల్లి రాము, గుండా రమేష్ బాబు, ఓరుగంటి పరమేష్, నూనె కిశోర్ కుమార్, కొమిరిశెట్టి రమాదేవి, గజవెల్లి సత్తయ్య, ప్రసన్న, పద్మ, నాగలక్ష్మి, మురారిశెట్టి కృష్ణయ్య, గుడిపాటి సత్యనారాయణ, రవీందర్‌కుమార్ పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని వాసవి క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం మన ఊరు-మనసారా కార్యక్రమాలు నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారి ఆలయం నుంచి ఒడిబియ్యం తీసుకుని వాసవీమాత ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. అనంతరం తాటికల్ రోడ్డులో వెల్‌కం బోర్డులు ఏర్పాటు, ఆలయాలకు వాటర్ ట్యాంక్‌లు అందజేశారు. ఆరుగురు దివ్యాంగులకు రూ.1000 చొప్పున ఆర్థిక సహాయాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకల్ల రామకృష్ణ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కుమార్ అందజేశారు._ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ డిస్ట్రిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మీ, క్లబ్ అధ్యక్షులు గుడిపాటి రవి, తేలుకుంట్ల రాజు, ప్రతినిధులు పాల్గొన్నారు.

నల్ల జెండాలతో సీపీఎం నాయకుల నిరసన


నల్లగొండ టౌన్ : నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

నల్లగొండ టౌన్: బిహార్ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించి, అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బీజేపీ కుట్ర పన్నుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా శుక్రవారం నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద సీపీఎం నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన ఓట్లే వున్నాయని, బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లేస్తారని భావించి వారి ఓట్లు తొలగించిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో 40 నుంచి 60 శాతం ఓట్లను తీసేశారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, మహ్మద్ సలీం, గంజి మురళీధర్, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, మల్ల మహేష్, నలపరాజు సైదులు, తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, కుంభం కృష్ణారెడ్డి అవుట రవీందర్, బొల్లు రవీందర్, కొండ వెంకన్న, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై సీపీఎం నిరసన

కేతేపల్లి: బిహార్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిరసిస్తూ శుక్రవారం కేతేపల్లిలో సీపీఎం నాయకులు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు మాట్లాడుతూ ఓటర్ల సమగ్ర సవరణ పేరుతో ఎన్నికల కమిషన్ బిహార్ రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు కోట లింగయ్య, అల్లి ప్రభాకర్, వంగూరి వెంకన్న, బంద బాల, జయప్రకాష్, రాధిక, లూవీస్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: బిహార్ రాష్ట్రంలో లక్ష ఓట్లు తొలగించినందుకు నిరసనగా చిట్యాలలో సీపీఎం ఆధ్వర్యంలో నల్ల బ్యానర్, నల్ల బ్యాడ్జీలతో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న బిహార్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఓటర్ల తొలగింపు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, నాయకులు ఐతరాజు నర్సింహ, మెట్టు నర్సింహ, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, చంద్రమౌళి, గట్టయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ముందస్తు రక్షాబంధన్ వేడుకలు


నకిరేకల్ : ఎస్ఐ లచ్చిరెడ్డికి రాఖీ కడుతున్న ధర్మజాగరణ సమితి మహిళలు


నల్లగొండ : టీఎన్జీఓ నాయకులకు రాఖీలు కడుతున్న మహిళా ఉద్యోగులు


నల్లగొండ: ఎస్ఐకి బొట్టు పెడుతున్న మహిళా పోలీస్


నకిరేకల్ : పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థినులు

నల్లగొండ: పట్టణంలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్‌కు, పోలీసులకు మహిళా ఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామదాస్, ఉపేందర్‌స్వామి, భరోసా కేంద్రం ఎస్ఐ అంజలి, షీటీం ఏఎస్ఐలు రుక్యా సుల్తాన్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి, షీటీం, భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: టీఎన్జీఓస్ భవన్‌లో శుక్రవారం టీఎన్‌జీఓ నాయకులకు, ఉద్యోగులకు మహిళా ఉద్యోగులు రాఖీలు కట్టి ముందస్తు రాఖీ వేడుక చేసుకున్నారు. టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, జిల్లా కార్యదర్శి శేఖర్‌రెడ్డి, నర్సింహాచారి , విజయ్, జయరావు, ప్రదీప్ రణదీవే, అజీమ్, ఆంజనేయులు, భాస్కర్, సత్యనారాయణ, నారాయణస్వామి, సుమన్, శ్రీనివాస్, రమ్య సుధ, సునీత, అనురాధ, సుమలత పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో..

నకిరేకల్ : దర్మజాగరణ సమితి ఆధ్వర్యంలోనకిరేకల్ .పోలీస్ స్టేషన్‌లో రక్షబంధన్ వేడుకలు నిర్వహించారు. ఎస్ఐ లచ్చిరెడ్డితోపాటు, పోలీసులందరికీ మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి ప్రతినిధులు పందాల వసంత, భూపతి యశోద, రమాదేవి, సంధ్య, బోనగిరి శోభ పాల్గొన్నారు.

అదేవిధంగా నకిరేకల్ మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల హెచ్ఎం వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నర్సింహమూర్తి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో రాఖీ పండగ వేడుకలు

చిట్యాల: పట్టణంలోని ఆక్స్‌ఫోర్డ్ పాఠశాల, గ్రీన్ గ్రోవ్ పాఠశాల, చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్‌లో శుక్రవారం ముందస్తుగా రాఖీ పండగ వేడుకలను విద్యార్థులు నిర్వహించుకున్నారు. ప్రిన్సిపాళ్లు పెద్ది నరేందర్, బొడిగె విజయ్‌కుమార్‌గౌడ్, గ్రీన్ గ్రోవ్ పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాంధీజీ పాఠశాలలో..

చండూరు: పట్టణంలోని గాంధీజీ పాఠశాలలో శుక్రవారం రాఖీ వేడుకలు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థినులు, విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, రాధిక, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

నల్లగొండ: పట్టణంలోని 14వ వార్డులో జేరిపోతుల గోపాల్‌గౌడ్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరావు, రూరల్ ఎస్ఐ సైదాబాబా, బొజ్జ శంకర్, జేరిపోతుల భాస్కర్, గురిజ వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

డయాలసిస్ రోగులకు భోజనం ఏర్పాటు

మర్రిగూడ : కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం మండల కేంద్రంలోని ఆస్పత్రిని సందర్శించి డయాలసిస్ పేషెంట్లకు మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి ఆస్పత్రికి వచ్చే డయాలసిస్ పేషెంటకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ శంకర్‌నాయక్ శుక్రవారం తెలిపారు. ఆరోగ్యమిత్ర గిరి యాదయ్య, డయాలసిస్ ఇన్‌చార్జ్ సిబ్బంది సంధ్య పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలో అసంపూర్తిగా నిర్మించిన రహదారి విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ శుక్రవారం నార్కట్‌పల్లి ఎంపీడీఓ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ నార్కట్‌పల్లిలో చేపట్టిన రహదారి విస్తరణ పనులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదన్నారు. నల్లగొండ చౌరస్తా వద్ద చిన్నపాటి వర్షానికి చెరువును తలపించేవిధంగా నీళ్లు నిలుస్తున్నాయని వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్, పాల్వాయి భాస్కర్‌రావు, మల్లెబోయిన రామలింగం, పాలకూరి రమేష్ పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు